సంచలన తెలుగు దినపత్రిక

PRGI : T/TG/2026/0126/4786/1242

# హంస కలం వార్త

HAMSA KALAM VARTA

తెలంగాణ-ఆంధ్రప్రదేశ్, సంపుటి-01, సంచిక-93, చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి, వేల : రూ.5/-  గురువారం 23-04-2026




## ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

- కాల్పుల విరమణ పొడిగించడం ఇష్టంలేదన్న ట్రంప్
- ఇరాన్‌కు చర్చలు తప్ప మరో మార్గం లేదని వ్యాఖ్య
- విరామ సమయంలో అదనపు ఆయుధాలను సమకూర్చుకుంటామని వెల్లడి



ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరిక జారీ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాల్పుల విరమణను పొడిగించడం తనకు ఏమాత్రం ఇష్టం లేదని స్పష్టం చేశారు. ఇరాన్‌కు చర్చలు తప్ప మరో మార్గం లేదని, ఒప్పందం కుదుర్చుకోవాల్సిందేనని తేల్చిచెప్పారు. చర్చల నేపథ్యంలో, ఈ విరామ సమయాన్ని వినియోగించుకుని అమెరికా సైన్యం అదనపు

## ఇరాన్‌కు చైనా సాయం




- అమెరికా పట్టుకున్న నౌకతో గుట్టురట్టు?
- హర్మూజ్ జలసంధిలో ఇరాన్‌కు చెందిన నౌకను అడ్డగించిన అమెరికా
- షిప్‌లో క్షిపణుల కోసం రసాయనాలు ఉన్నాయని నిక్కీ హేలీ ఆరోపణ
- చైనా నుంచి వస్తున్న ఈ నౌక ఇరాన్‌కు చైనా సాయానికి నిదర్శనమన్న హేలీ
- అమెరికా చర్యను 'సాయుధ దోపిడీ'గా అభివర్ణించిన ఇరాన్

అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి. హర్మూజ్ జలసంధిలో అమెరికా విధించిన దిగ్బంధనాన్ని ఉల్లంఘించి ప్రయాణిస్తున్న ఇరాన్ నౌకను అమెరికా నౌకాదళం స్వాధీనం చేసుకుంది. అయితే, చైనా నుంచి వస్తున్న ఈ నౌకలో క్షిపణుల కోసం ఉద్దేశించిన రసాయన

# రేవంత్‌కు కడుపు మంట.!

- ఢిల్లీ పర్యటనపై హరీష్ రావు కీలక వ్యాఖ్యలు..
- తెలంగాణలో యూత్ సచ్చిపోయిన్రా..?
- ఢిల్లీ పర్యటనపై హరీష్ రావు కీలక వ్యాఖ్యలు.
- జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరికపై కవిత సంచలన వ్యాఖ్యలు..







ముఖ్యమంత్రి రేవంత్ పెట్టే అక్రమ కేసులను ఎదుర్కోవడానికి, కాళేశ్వరం కేసులపై ఢిల్లీకి వెళ్లి లాయర్లతో చర్చించినట్లు హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. అంతే కాకుండా

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా కేసీఆర్ మరో కీలక సమావేశం ఏర్పాటు



ఈ నెల 27న తెలంగాణ భవన్‌లో అత్యున్నత స్థాయి సమావేశంపార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా భేటీ భవిష్యత్ పోరాటాలకు శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్న గులాబీ బాస్ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల సందర్భంగా, పార్టీ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 27వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో అత్యున్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా ఈ భేటీ జరగనుంది. పార్టీ సభ్యత్వాల పునరుద్ధరణ - మిగతా 2 లో

## కేసీఆర్ ఆదేశాల మేరకే ఢిల్లీకి వెళ్లాను కానీ!: హరీశ్ రావు




తన ఢిల్లీ పర్యటనపై రేవంత్ రెడ్డి సీఎంవో నుంచి లీకులు ఇచ్చారని విమర్శ విషయం ఉన్నవారు ఎవరూ ఇలాంటి పనులు చేయరన్న హరీశ్ రావు రేపు సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ ఉందని వెల్లడి తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు తాను ఢిల్లీకి వెళ్లానని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆయన - మిగతా 2 లో


## తమిళనాడులో ఊహించని ఫలితాలు వస్తాయి




- ★ కూటముల లెక్కలు, పార్టీల అంచనాలు తారుమారవుతాయన్న విజయ్
- ★ విజిల్ సత్తా ఏమిటో ఫలితాలు చెబుతాయన్న విజయ్
- ★ డీఎంకేను ఇంటికి పంపించేందుకు ఇదే చివరి ప్రచారమన్న విజయ్

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు వస్తాయని, కూటముల లెక్కలు, పార్టీల అంచనాలు ఈ ఎన్నికల్లో

## 'న్యాయం జరిగింది, భారత్ మర్చిపోదు'






- పహల్గాం ఉగ్రదాడికి ఏడాది పూర్తి- ఆపరేషన్ సిందూర్‌ను గుర్తుచేసిన ఆర్మీ
- కొన్ని సరిహద్దులను అస్సలు దాటకూడదు
- భారతదేశం మర్చిపోదు
- పహల్గాంలో ఉగ్రదాడికి ఏడాది పూర్తయిన వేళ భారత ఆర్మీ ట్వీట్

జమ్ము కశ్మీరులోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగి ఏడాది పూర్తయిన వేళ ఆపరేషన్ సిందూర్‌ను గుర్తు చేస్తూ భారత ఆర్మీ ఒక - మిగతా 2 లో

# డీల్ కుదరకుంటే బాంబులు వేస్తామన్న ట్రంప్

- మరోమారు శాంతి చర్చలకు యూఎస్, ఇరాన్
- కాల్పుల విరమణే లక్ష్యంగా
- పాకిస్థాన్ కు జేడీ వాన్స్, ఖలీబాఫ్
- రీజినల్ అఫీషియల్స్ వెల్లడి






పశ్చిమాసియా ఉద్రిక్తతలు తగ్గించేందుకుగాను, మరో రౌండ్ శాంతి చర్చలు జరిపేందుకు అమెరికా, ఇరాన్ సిగ్నల్ ఇచ్చాయని ఇద్దరు రీజినల్ అధికారులు మంగళవారం తెలిపారు. పాక్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా జరిగిన మొదటి రౌండ్ శాంతి చర్చలు విఫలమైన నేపథ్యంలో, తాజా వార్త రావడం గమనార్హం. అయితే ఈ చర్చల సమయం, తేదీకి సంబంధించి అటు అమెరికా కానీ, ఇటు ఇరాన్ కానీ ధ్రువీకరించలేదు. పైగా తమదేశాధికారులు

## కేరళలో ఘోర విషాదం



- బాణసంచా పరిశ్రమలో పేలుడు, 13 మంది మృతి
- త్రిస్సూర్ పూరం వేడుకల్లో భారీ పేలుడు
- ఘటనలో 13 మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలు
- బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం
- అప్రమత్తమైన కేరళ ప్రభుత్వం, సహాయక చర్యలు ముమ్మరం
- ఘటనపై విచారణకు ఆదేశించిన అధికారులు

కేరళలోని ప్రసిద్ధ త్రిస్సూర్ పూరం వేడుకల్లో ఘోర విషాదం చోటుచేసుకుంది. బాణసంచా తయారీ కేంద్రంలో - మిగతా 2 లో

# ఎన్డీయేతోనే తమిళనాడుకు పూర్వ వైభవం

- తమిళనాడులో చంద్రబాబు ఎన్నికల ప్రచారం
- చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి మీడియా సమావేశం
- డీలిమిటేషన్‌పై డీఎంకే, కాంగ్రెస్ తీరును ఎండగట్టిన చంద్రబాబు
- మహిళా రిజర్వేషన్లను అడ్డుకుని దక్షిణాదికి నష్టం చేశారని ఆవేదన
- మాతృభాషను గౌరవిద్దాం.. ఇతర భాషలపై ద్వేషం వద్దని హితవు




అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాల కల్పన జరగాలంటే అది ఒక్క ఎన్డీఏతోనే సాధ్యమని, తమిళనాడు రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురాగల శక్తి ఎన్డీఏ కూటమికి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా

## వెంకట్రామిరెడ్డి డిస్మిస్‌పై తీవ్రస్థాయిలో స్పందించిన జగన్




- ఉద్యోగ సంఘ నేత వెంకట్రామిరెడ్డిని డిస్మిస్ చేసిన సర్కారు... మండిపడ్డ జగన్
- ప్రశ్నించే గొంతుకలను ప్రభుత్వం అణిచివేస్తోందని ఆరోపణ
- హామీలు నెరవేర్చలేక భయంతోనే చంద్రబాబు కక్ష సాధింపు చర్యలు అంటూ ఆగ్రహం
- అశోక్ బాబు విషయంలో ఓ నీతి, ఇతరులకు మరో నీతా అని ప్రశ్న

ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డిని సర్వీసు నుంచి తొలగించడంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. ఎన్నికల్లో ఇచ్చిన - మిగతా 2 లో

## అనకాపల్లిలో రూ.5,400 కోట్ల రీన్యూ సోలార్ ప్లాంట్

ఈ నెల 23న శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు




- అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రీన్యూ భారీ సోలార్ ప్లాంట్
- రూ. 5,400 కోట్ల పెట్టుబడితో ఇంగోట్-వేఫర్ తయారీ కేంద్రం
- ఏప్రిల్ 23న శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఈ ప్రాజెక్టు ద్వారా 2,100 మందికి పైగా ఉపాధి అవకాశాలు

ఏపీలో మొత్తం రూ. 82,000 కోట్ల పెట్టుబడుల దిశగా రీన్యూ సంస్థ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో మరో భారీ

## అనకాపల్లిలో రూ.5,400 కోట్ల రీన్యూ సోలార్ ప్లాంట్

మొదటిపేజీ తరువాయి – పెట్టుబడికి రంగం సిద్ధమైంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో సుమారు రూ. 5,400 కోట్ల వ్యయంతో సోలార్ ఇంగోట్-వేఫర్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రముఖ పునరుత్పాదక ఇంధన సంస్థ రీన్యూ ఎనర్జీ గ్లోబల్ (=వచీవష) ముందుకొచ్చింది. ఈ మెగా ప్రాజెక్టుకు ఏప్రిల్ 23న ముఖ్యమంత్రి చంద్రబాబు, రీన్యూ సీఈఓ సుమంత్ సిన్హాతో కలిసి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 4,200 కోట్లతో 6 గిగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ఇంగోట్-వేఫర్ తయారీ ప్లాంట్‌ను, మరో రూ. 1,200 కోట్లతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ పవర్ ప్లాంట్‌ను రీన్యూ నిర్మించనుంది. కేవలం 24 నెలల రికార్డు సమయంలోనే ఈ ప్లాంట్‌లో కార్యకలాపాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,100 మందికి పైగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. సోలార్ పీవీ మాడ్యూల్స్, సెల్స్ తయారీకి అత్యంత కీలకమైన ఇంగోట్స్, వేఫర్లను దేశీయంగా ఉత్పత్తి చేయడం ద్వారా సోలార్ సరఫరా రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు ఈ ప్లాంట్ దోహదపడనుంది. 2015 నుంచి రాష్ట్రంలో కార్యకలాపాలు సాగిస్తున్న రీన్యూ, ఇప్పటికే అనంతపురం జిల్లాలో రూ. 22,000 కోట్లతో దేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ కాంప్లెక్స్‌ను నిర్మిస్తోంది. తాజా ప్రాజెక్టుతో కలిపి రాష్ట్రంలో మొత్తం రూ. 82,000 కోట్ల పెట్టుబడుల దిశగా రీన్యూ అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టుతో అనకాపల్లి పారిశ్రామిక ముఖచిత్రం మారనుందని నిపుణులు భావిస్తున్నారు.

## ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి – ఆయుధ సామాగ్రిని సమకూర్చుకుంటుందని ఆయన తెలిపారు. ఇరాన్‌పై దాడులు తిరిగి ప్రారంభించేందుకు తమ సైన్యం సిద్ధంగా ఉందని, తాను ఆదేశిస్తే అదే జరుగుతుందని హెచ్చరించారు. తదుపరి చర్చల్లో పురోగతి కనిపిస్తే కాల్పుల విరమణను కొనసాగిస్తారా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, కాల్పుల విరమణ కొనసాగించాలనుకోవడం లేదని అన్నారు. తమకు అంత సమయం కూడా లేదని తెలిపారు. కాగా, కాల్పుల విరమణ నేడో, రేపో ముగియనుంది.

## తమిళనాడులో ఊహించని ఫలితాలు వస్తాయి

మొదటిపేజీ తరువాయి – తారుమారవుతాయని ప్రముఖ సినీ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ అన్నారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. విజిల్ సత్తా ఏమిటో ఫలితాలు చెబుతాయని అన్నారు. ఎన్నికల్లో ఒకప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవని అన్నారు. తరం మారిందని, సంప్రదాయ ఓటింగ్ లెక్కలు ఇప్పుడు చిత్తు కానున్నాయని జోస్యం చెప్పారు. డీఎంకేను ఇంటికి పంపించేందుకు ఇదే చివరి ప్రచారమని, స్టాలిన్ సర్ ఇంటికే పరిమితమవుతారని జోస్యం చెప్పారు. బీజేపీకి చెందిన ఒక మంత్రి తనను నటుడు అంటున్నారని, నేను నటుడిని అన్న మాట వాస్తవమేనని, కానీ రాజకీయాల్లో మాత్రం నటుడిని కాదని అన్నారు. కానీ వీరు రాజకీయాల్లో నటులు అని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నామని చెప్పి బీజేపీ నాయకులు నాటకాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను ఒక్కడిని ఓడించడం కోసం అందరూ ఏకమయ్యారని వ్యాఖ్యానించారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా కేసీఆర్ మరో కీలక సమావేశం ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి – కార్యక్రమంపై కేసీఆర్ ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని రీ-ఆర్గనైజ్ చేసే దిశగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, జెడ్పీ మాజీ చైర్మన్లను ఆహ్వానించారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో, భవిష్యత్ పోరాటాల కోసం శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ముఖ్యంగా రజతోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా ఒక భారీ యాక్షన్ ప్లాన్‌ను ప్రకటించే అవకాశం ఉంది.

## వెంకట్రామిరెడ్డి డిస్మిస్‌పై తీవ్రస్థాయిలో స్పందించిన జగన్

మొదటిపేజీ తరువాయి – హామీలను నెరవేర్చాలని అడిగినందుకే ప్రభుత్వం కక్ష సాధించిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు భయంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏలు, పీఆర్సీ, ఐఆర్ వంటివి అమలు చేయాలని కోరడమే వెంకట్రామిరెడ్డి చేసిన నేరమా అని జగన్ ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రశ్నించే గొంతుకలను 'రెడ్ బుక్' రాజ్యాంగంతో అణిచివేయాలని చూస్తున్నారని విమర్శించారు. గతంలో సీఎం స్థాయిలో అసెంబ్లీలో అబద్ధాలు చెప్పారని ఓ సీఐ బాధపడితే, ఆయన్ను కూడా ఉద్యోగం నుంచి తొలగించడం చంద్రబాబు నిరంకుశ పాలనకు నిదర్శనమని అన్నారు. గతంలో ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షుడిగా ఉన్న అశోక్ బాబు, ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూనే కర్ణాటకలో బీజేపీకి వ్యతిరేకంగా ప్రచారం చేసినప్పుడు ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోలేదని జగన్ నిలదీశారు. తమ వారికి ఒక న్యాయం, ఇతరులకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఊదరగొట్టిన సూపర్ సిక్స్, 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి హామీలను రెండేళ్లు గడిచినా నెరవేర్చలేదని జగన్ విమర్శించారు. వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేసి వారిని రోడ్డున పడేశారని, సచివాలయ ఉద్యోగులపై ఒత్తిడి పెంచి వారి మరణాలకు కారణమయ్యారని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వం తప్పులు చేస్తోంది కాబట్టే, ప్రశ్నించే వారికి భయపడుతోందని జగన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## కేసీఆర్ ఆదేశాల మేరకే ఢిల్లీకి వెళ్లాను కానీ!: హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి – చెప్పిన పని కోసమే తాను, వినోద్ కుమార్ తదితరులం వెళ్లామని చెప్పారు. ముఖ్యమంత్రి పెట్టే అక్రమ కేసులను ఎదుర్కోవడానికి, కాళేశ్వరం కేసులపై ఢిల్లీకి వెళ్లి లాయర్లతో చర్చించినట్లు చెప్పారు. కానీ తన ఢిల్లీ పర్యటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎంవో నుంచి లీకులు ఇచ్చారని, మీడియా వాళ్లతో అర్థం లేని బ్రేకింగ్‌లు పెట్టించారని ఆరోపించారు. విషయం ఉన్న వారు ఎవరైనా ఇలాంటి పనులు చేయరని, విషయం లేనివారే ఇలా చేస్తారని విమర్శించారు.

### రేపు ఓటుకు నోటు కేసు విచారణ

రేపు ఓటుకు నోటు కేసు కూడా సుప్రీంకోర్టులో విచారణకు రానుందని, ఆ కేసు గురించి న్యాయవాదులతో చర్చించామని అన్నారు. ఈ కేసులో నాటి ముఖ్యమంత్రి, హోంమంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం తరఫున అనామక లాయర్‌ను పెట్టారని విమర్శించారు. నిందితుల తరఫున మాత్రం ప్రముఖ లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారని చెప్పారు. రేపటి విచారణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముద్దాయిగా ఉన్నారని గుర్తు చేశారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో రాత్రి రాహుల్ గాంధీతో, ఉదయం బీజేపీ వారితో తిరిగారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నిన్న బయటకు వచ్చినందనే రెండో విడత రైతు భరోసా నిధులు విడుదల చేశారని అన్నారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సిన సొమ్మును పంట చేతికి వచ్చాక ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయి, తమ పార్టీ అధినేత కేసీఆర్ స్థాయి ఏమిటో తెలంగాణ ప్రజలకు నిన్నటి బహిరంగ సభలతో అర్థమైందని అన్నారు. కేసీఆర్ జగిత్యాల సభ ప్రసంగాన్ని 36 లక్షలమంది చూస్తే, రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కేవలం 4 లక్షలమంది మాత్రమే చూశారని అన్నారు. రేవంత్ రెడ్డి తెలిసి చేశారో లేక తెలియక చేశారో కానీ కేసీఆర్ సభ సమయంలోనే రేవంత్ రెడ్డి తన సభను ఏర్పాటు చేసుకోవడంతో ఎవరి రేటింగ్ ఏమిటో తెలిసిందని అన్నారు.

## ఇరాన్‌కు చైనా సాయం..



మొదటిపేజీ తరువాయి – సామగ్రి ఉందని రిపబ్లికన్ పార్టీ నేత, భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ సంచలన ఆరోపణలు చేశారు. "ఈ వారాంతంలో హర్మూజ్ జలసంధిలో అమెరికా పట్టుకున్న నౌక, చైనా నుంచి ఇరాన్‌కు వెళ్తోంది. ఇందులో క్షిపణుల కోసం రసాయన సామగ్రి ఉంది. ఆగమని పదేపదే హెచ్చరించినా అది ఆగలేదు" అని నిక్కీ హేలీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇరాన్ పాలనకు చైనా మద్దతిస్తోందన్న వాస్తవాన్ని ఇకపై విస్మరించలేమని ఆమె వ్యాఖ్యానించారు. అమెరికా దళాలు 'టౌస్కా' అనే ఇరాన్ జెండా ఉన్న కంటైనర్ షిప్‌ను గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఇరాన్‌కు చెందిన చాబహార్ పోర్ట్ సమీపంలో అదుపులోకి తీసుకున్నాయి. ఈ నౌక ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ షిప్పింగ్ లైన్స్ (ఐఆర్ఐఎస్ఎల్) సమూహానికి చెందింది. అమెరికా చర్యను 'సాయుధ దోపిడీ'గా ఇరాన్ అభివర్ణించింది. దిగ్బంధనాన్ని ఎత్తివేసే వరకు చర్చలకు హాజరుకాబోమని స్పష్టం చేసింది. మరోవైపు రాయిటర్స్ వార్తా సంస్థ ప్రకారం ఈ నౌకలో సైనిక, పౌర అవసరాలకు వాడే ద్వంద్వ వినియోగ వస్తువులు ఉండవచ్చని అమెరికా భద్రతా వర్గాలు ప్రాథమికంగా అంచనా వేస్తున్నాయి. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమానికి సహాయం చేస్తోందన్న ఆరోపణలతో అమెరికా ఇప్పటికే 2019లో ఐఆర్ఐఎస్ఎల్ సంస్థపై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే.

## ఎన్డీయేతోనే తమిళనాడుకు పూర్వ వైభవం

మొదటిపేజీ తరువాయి – మంగళవారం నాడు చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా డీఎంకే, కాంగ్రెస్ పార్టీల వైఖరిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమిళనాడు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల వల్ల రాష్ట్రం ఎలా నష్టపోతుందో వివరించారు.

### రాహుల్, స్టాలిన్ దీని ద్వారా ఏం సాధించారు?

మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల విషయంలో డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేశాయని చంద్రబాబు ఆరోపించారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రాన్ని ఓడించామని డీఎంకే, కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ వంటి పార్టీలు భావిస్తున్నాయి. కానీ వాస్తవానికి వారు ఈ దేశ మహిళలను, దక్షిణాది రాష్ట్రాలను ఓడించారు. జనాభాతో సంబంధం లేకుండా ప్రస్తుతం ఉన్న సీట్లకు అదనంగా 50 శాతం పెంచాలనేది కేంద్రం ప్రతిపాదన. ఆ పెరిగిన సీట్లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తాయి. దీనివల్ల దక్షిణాదికి ఎలాంటి నష్టం లేదు. ఈ ఫార్ములా కంటే మెరుగైనది మరొకటి ఉంటుందా? అయినా, కేవలం రాజకీయ కారణాలతో ఈ రెండు బిల్లులను అడ్డుకున్నారు. రాహుల్ గాంధీ, స్టాలిన్ దీని ద్వారా ఏం సాధించారు?" అని చంద్రబాబు ప్రశ్నించారు. "సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేను దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా ఎందుకు ఆలోచిస్తాను? నేను దక్షిణాది వైపే మాట్లాడుతున్నాను. 2001లో వాజ్‌పేయి హయాంలో జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రతిపాదన వస్తే, అది దక్షిణాదికి నష్టమని చెప్పి నేనే ఆపించాను. ఈ విషయాన్ని ఇండియా కూటమి పార్టీలు గుర్తుంచుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు.

### తమిళనాడుకు గత వైభవమేదీ?

ఒకప్పుడు దక్షిణ భారతదేశానికే కేంద్రంగా ఉన్న చెన్నై, ఇప్పుడు హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలతో పోటీ పడలేకపోతోందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "తమిళనాడులో అభివృద్ధి ఆగిపోయింది. శాంతిభద్రతలు క్షీణించాయి. మహిళలపై నేరాలు, కస్టోడియల్ మరణాలు, డ్రగ్స్ వాడకం పెరిగిపోయాయి. గతంలో తమిళనాడుకు గొప్ప చరిత్ర ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి ఉందా? జరిగిన కొద్దిపాటి అభివృద్ధి కూడా కేంద్ర నిధుల వల్లే. చెన్నై రైల్వే స్టేషన్ ఆధునికీకరణ, చెన్నై-బెంగళూరు-అమరావతి హైస్పీడ్ రైలు కారిడార్ వంటివి కేంద్రం చొరవే. డీఎంకే లాంటి పార్టీల వల్ల రాష్ట్రం వెనుకబడుతోంది" అని విమర్శించారు.

### ఇప్పుడు ఏపీని చూడండి

కేంద్ర సహకారంతో ఆంధ్రప్రదేశ్ ఎలా అభివృద్ధి పథంలో పయనిస్తోందో చంద్రబాబు వివరించారు. "దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నాయి. డబ్బులు లేకున్నా, ల్యాండ్ పూలింగ్ వంటి వినూత్న పద్ధతిలో రాజధాని నిర్మిస్తున్నాం. ఇదంతా కేంద్రం సహకారంతోనే సాధ్యమైంది. తమిళనాడులోనూ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే బుల్లెట్ స్పీడ్‌తో అభివృద్ధి జరుగుతుంది" అని ఆయన భరోసా ఇచ్చారు.

### భాషా రాజకీయాలు వద్దు

ప్రధాని మోదీపై వ్యతిరేకతతో భాషాపరమైన బేధాలు సృష్టించడం సరికాదని చంద్రబాబు హితవు పలికారు. "మాతృభాషను గౌరవించాలి, కానీ ఇతర భాషలపై ద్వేషం వద్దు. హిందీని కేంద్రం జాతీయ భాషగా ప్రకటించలేదు. ప్రధాని మోదీ సైతం మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని చెబుతున్నారు. భాష పేరుతో అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదు" అని అన్నారు. నదుల అనుసంధానం ద్వారా తమిళనాడు నీటి కష్టాలు తీరతాయని, అది ఎన్డీఏతోనే సాధ్యమని తెలిపారు. తిరువళ్లువార్ నుంచి అబ్దుల్ కలాం వరకు ఎందరో మహనీయులు పుట్టిన ఈ గడ్డపై ప్రజలు పురోగామి ఆలోచనలతో ఎన్డీఏకు మద్దతివ్వాలని కోరారు.

## 'న్యాయం జరిగింది, భారత్ మర్చిపోదు'

మొదటిపేజీ తరువాయి – ట్వీట్ చేసింది. మానవత్వపు హద్దులు దాటినప్పుడు, ప్రతిస్పందన నిర్ణయాత్మకంగా ఉంటుందని హెచ్చరించింది. న్యాయం జరిగిందని, భారతదేశం ఐక్యంగా నిలుస్తుందని భారత సైన్యం స్పష్టం చేసింది. కొన్ని సరిహద్దులను అస్సలు దాటకూడదు, భారతదేశం మర్చిపోదు అని రాసి ఉన్న ఒక గ్రాఫిక్స్‌ను ఈ ట్వీట్‌కు భారత ఆర్మీ జతపర్చింది. 2025 ఏప్రిల్ 22న పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు పహల్గాంలోని టూరిస్టులు లక్ష్యంగా జరిపిన ఉగ్రదాడిలో 26 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. టూరిస్టులను చంపే ముందు వారి మతం గురించీ ఉగ్రవాదులు ప్రశ్నలు అడిగినట్లు వెల్లడైంది. ఇందుకు ప్రతీకారంగా 2025 మే 7 నుంచి 10 వరకు ఆపరేషన్ సిందూర్‌ను భారత్ నిర్వహించింది. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంతో పాటు వందలాది ఉగ్రవాదులను కడతేర్చింది.

### వేదనలోనే బాధిత కుటుంబాలు

పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలు నేటికీ ఆ షాక్ నుంచి బయటికి రాలేకపోయాయి. ఉగ్రవాదుల పైశాచిక చేష్టల కారణంగా తమ వాళ్లను కోల్పోయామనే మానసిక వేదన వారిని వెంటాడుతోంది. ఈ వివరాలను ఓ బాధిత కుటుంబం మాటల్లోనే చూద్దాం. ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామన్నారు, ఇవ్వలేదు : ప్రశాంత కుమార్ శతపథి భార్య"నా భర్త పేరు ప్రశాంత కుమార్ శతపథి. ఆయన పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయారు. పాక్ ఉగ్రవాదులు నా భర్తను పొట్టన పెట్టుకున్నారు. మా ఆయన చనిపోయి ఏడాది గడిచింది. కానీ ఈ వ్యవధిలో నాకు నా భర్త గుర్తుకు రాని రోజంటూ లేదు. మా ఆయన ఇంట్లో ఉంటే జీవితమే వేరేలా ఉండేది. అప్పట్లో నేనొక తాత్కాలిక ఉద్యోగం చేసేదాన్ని. కానీ ఇప్పుడది నాకు తప్పనిసరిగా మారింది. ఎందుకంటే కుటుంబ భారం మొత్తం నేనే మోయాల్సి ఉంది. పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇస్తామని కేంద్ర సర్కారు గతంలో హామీ ఇచ్చింది. ఆ హామీని నిలుపుకోవాలి. నా పిల్లల చదువు ఖర్చులను భరిస్తామని, ఆర్థికసాయం అందిస్తామని అప్పట్లో మాట ఇచ్చారు. ఆర్థికసాయమైతే అందింది. కానీ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వలేదు. కొన్ని రాష్ట్రాల్లో పహల్గాం మృతుల కుటుంబీలకు విద్యార్హతల ప్రాతిపదికన ఇప్పటికే ఉద్యోగాలిచ్చారు. నాకిచ్చిన హామీలను వీలైనంత త్వరగా ప్రభుత్వం నెరవేర్చాలి" అని పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన ప్రశాంత కుమార్ శతపథి భార్య తెలిపారు.

### ఆపరేషన్ సిందూర్‌తో భారత్ తడాఖా

గతేడాది పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌పై భారత్ చాలా రకాలుగా చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో ఆ దేశంతో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ఆపేసింది. గతంలో పాక్‌తో కుదిరిన సింధూ నదీజలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. భారత్‌పై ఏ రకమైన ఉగ్రదాడి జరిగినా ఉపేక్షించేది లేదని అప్పట్లో ప్రధాని మోదీ పాక్‌ను తీవ్రంగా హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మే 7న తెల్లవారుజామున పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీరు (పీఓకే)లలోని ఉగ్రవాద స్థావరాలపై భారత త్రివిధ దళాలు మెరుపు దాడులు చేశాయి. లష్కరే తయ్యాబా, జైషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలకు చెందిన స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో 100 మందికిపైగా పాక్ ఉగ్రవాదులు హతమయ్యారు. దీంతో బార్డర్‌లో కాల్పులను పాక్ తీవ్రతరం చేసింది. డ్రోన్లతో భారత సరిహద్దు ప్రాంతాలపై దాడులు చేసేందుకు యత్నించింది. వీటిని భారత గగనతల రక్షణ వ్యవస్థలు సమర్థంగా ఎదుర్కొన్నాయి. భారత మిస్సైల్, డ్రోన్, వైమానిక దాడుల్లో పాక్‌లోని సైనిక, వైమానిక స్థావరాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఈ దుస్థితిలో మే 10న కాల్పుల విరమణకు తాము సిద్ధమని భారత్‌ను పాక్ వేడుకుంది. అందుకు వెంటనే భారత్ అంగీకారం తెలిపింది.

### ఆపరేషన్ మహాదేవ్ : ఉగ్రవాదులు హతం

ఇక పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదుల ఏరివేత కోసం భారత సైన్యం 2025 జులై 28న ఆపరేషన్ మహాదేవ్‌ను నిర్వహించింది. ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు లష్కరే తయ్యాబా ఉగ్రవాదులను ఈ ఆపరేషన్‌లో భారత భద్రతా బలగాలు మట్టుబెట్టాయి.

## డీల్ కుదరకుంటే బాంబులు వేస్తామన్న ట్రంప్

మొదటిపేజీ తరువాయి – ఎవరూ పాకిస్థాన్ చేరుకోలేదని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ పేర్కొంది. కాగా, పాకిస్థాన్? నేతృత్వంలోని మధ్యవర్తులకు కీలక సమాచారం అందినట్లు తెలుస్తోంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఘేర్ ఖలీబాఫ్ తమ బృందాలతో కలిసి బుధవారం తెల్లవారు జామునే ఇస్లామాబాద్ చేరుకుంటారని సదరు అధికారులు తెలిపారు. అయితే మీడియాతో మాట్లాడే అధికారం లేకపోవడంతో, ఆ అధికారులు తమ పేర్లను వెల్లడించలేదు. వాస్తవానికి ఏప్రిల్? 8న ప్రారంభమైన కాల్పుల విరమణ ఒప్పందం ఈ బుధవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో తాజా చర్చలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

### బాంబులు వేస్తాం!

ఏదిఏమైనప్పటికీ శాంతి చర్చల విషయంలో ఇరుదేశాలు తమ పంతాన్ని వీడడం లేదు. ఒకవేళ నిర్ణీత గడువులోగా ఒప్పందం కుదరకపోతే బాంబు దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే? హెచ్చరించారు. "నిజానికి నేను బాంబు దాడులో జరుగుతాయని ఆశిస్తున్నాను. ఇలాంటి కఠినమైన ధోరణితోనే చర్చలకు వెళ్లడం సరైనదని నేను భావిస్తున్నాను. మేమంతా సిద్ధంగా ఉన్నాం. మా సైన్యం దాడులు చేయడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తోంది" అని ట్రంప్ అన్నారు. ఒకవేళ తదుపరి రౌండ్ చర్చల్లో పురోగతి కనిపిస్తే కాల్పుల విరమణ గడువును పొడిగిస్తారా అని విలేకరులు అడగగా, "నాకు అది ఇష్టం లేదు. మన దగ్గర అంత సమయం కూడా లేదు. ఇరాన్?కు ఒక అవకాశం ఉంది. వారు చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి" అని ట్రంప్ తేల్చిచెప్పారు. అయితే ట్రంప్ బెదిరింపులకు కౌంటర్?గా, తమ వద్ద ఇంకా బయటపెట్టని కొత్త ఎత్తుగడలు ఎన్నో ఉన్నాయని ఇరాన్ పేర్కొనడం గమనార్హం.

### ఇరాన్ కు ప్రాతినిధ్యం వహించేది ఎవరో

ఇరాన్ తో చర్చలకు అమెరికా తరఫున జేడీ వాన్స్ ప్రాతినిధ్యం వహిస్తారని ఇప్పటికే వైట్ హౌస్ ప్రకటించింది. అయితే ఇరాన్ మాత్రం ఇప్పటి వరకు తమ ప్రతినిధి ఎ వరో స్పష్టం చేయలేదు.

### హర్మూజ్ జలసంధి సంగతేంటి

పశ్చిమాసియా ఉద్రిక్తల సమయంలో హర్మూజ్ జలసంధిపై ఇరాన్ పట్టు సాధించింది. అందుకే ఇరాన్ హర్మూజ్ పై పట్టును సడలించేలా ఒత్తిడి తెచ్చేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే ఇరాన్ ఓడరేవులను దిగ్బందించింది. ప్రపంచంలోని 20 శాతం ముడి చమురు, సహజ వాయువు ఈ జలసంధి ద్వారానే రవాణా అవుతుంది. కానీ దీనిపై ఇప్పుడు ఇరాన్? నియంత్రణ ఉండడంతో వారి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. వాస్తవానికి యుద్ధానికి ముందు ఈ జలసంధి అంతర్జాతీయ షిప్పింగ్?కు పూర్తిగా అందుబాటులో ఉండేది. మళ్లీ అదే పరిస్థితి రావాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు.

### మొదటి రౌండ్ చర్చలు విఫలమైంది అందుకే!

యూఎస్ -ఇరాన్ మొదటి రౌండ్ శాంతి చర్చలు విఫలం కావడానికి ప్రధాన కారణం- ఇరాన్ అణు కార్యక్రమం, ప్రాంతీయ ప్రాక్సీ గ్రూపులు, హర్మూజ్ జలసంధి అంశాలపై ఏకాభిప్రాయం రాకపోవడమే. అమెరికా తమపై బెదిరింపులకు దిగడాన్ని సహించమని, బెదిరింపుల నీడలో తాము చర్చలకు అంగీకరించమని ఖలీబాఫ్ ఇంతకు ముందే స్పష్టం చేశారు.

### పాక్ ఆశాభావం

మరోవైపు అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చల కోసం టెహ్రాన్ తన ప్రతినిధుల బృందాన్ని పంపుతుందని పాకిస్థాన్ అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఇస్లామాబాద్ లో భద్రతను కట్టుదిట్టం చేశారు. వేల సంఖ్యలో సిబ్బందిని మోహరించి, విమానాశ్రయ మార్గాల్లో గస్తీని పెంచారు. ఏప్రిల్ 11, 12 తేదీల్లో జరిగిన మొదటి రౌండ్ సమావేశాల కంటే, ఈసారి భద్రతా ఏర్పాట్లు మరింత కఠినంగా ఏర్పాటు చేశారు. ఒక వేళ చర్చలు సఫలమైతే, యూఎస్ -ఇరాన్ అగ్రనేతలు ఒప్పందంపై సంతకాలు చేయడానికి ఇస్లామాబాద్ వచ్చే అవకాశం ఉందని భద్రతా విశ్లేషకుడు సయ్యద్ మొహమ్మద్? అలీ అభిప్రాయపడ్డారు.

## రేవంత్‌కు కడుపు మంట.!.

మొదటిపేజీ తరువాయి – రేవంత్ అసత్య లీక్ లు ఇస్తునే ఉంటాడని ఎద్దేవా చేశారు. రేవంత్‌కు కడుపు మంట.!. ఢిల్లీ పర్యటనపై హరీష్ రావు కీలక వ్యాఖ్యలు. తెలంగాణ రాజకీయాలు కాకరేపుతున్నాయి. నేతలు ఒకరిపైమరోకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు. ఎక్కడ చాన్స్ దొరికిన కూడా అస్సలు వెనక్కు తగ్గడంలేదు.తమ పదునైన వాగ్బాణాలతో ఆరోపణల అస్త్రాలను సంధించుకుంటున్నారు. ఈ క్రమంలో జగిత్యాలలో నిన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ జరిగింది. ముఖ్యంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ కు రాజీనామా చేసి బీఆర్ఎస్ కండువ కప్పుకున్నారు. ఈ క్రమంలో హరీష్ రావు ఢిల్లీకి వెళ్లడం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఒకవైపు జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరడం హరీష్ రావుకు ఇష్టంలేదని ప్రచారం జరిగింది. బీజేపీతో కలిసి హరీష్ రావు కాషాయం కండువ కప్పుకుంటారని ప్రచారం జరిగింది. దీనిపై తాజాగా.. హరీష్ రావు క్లారిటీ ఇచ్చారు. తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు తాను ఢిల్లీకి వెళ్లానని ఎమ్మెల్యే హరీశ్ రావు స్పష్టం చేశారు. వినోద్ కుమార్ తదితరులం ఢిల్లీకి వెళ్లి అక్కడి లాయర్లతో భేటి అయినట్లు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి పెట్టే అక్రమ కేసులను ఎదుర్కోవడానికి, కాళేశ్వరం కేసులపై ఢిల్లీకి వెళ్లి లాయర్లతో చర్చించినట్లు చెప్పారు. కానీ తన పర్యటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎంవో నుంచి లీకులు ఇచ్చారని, మీడియా వాళ్లతో అర్థం లేని బ్రేకింగ్‌లు పెట్టించారని ఫైర్ అయ్యారు. విషయం ఉన్న వారు ఎవరైనా ఇలాంటి పనులు చేయరని, విషయం లేనివారే ఇలా చేస్తారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా రేపు ఓటుకు నోటు కేసు కూడా సుప్రీంకోర్టులో విచారణకు రానుందని, ఆ కేసు గురించి లాయర్లతో చర్చించామని అన్నారు. ఈ కేసులో నాటి ముఖ్యమంత్రి, హోంమంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనామక లాయర్‌ను పెట్టారని విమర్శించారు. నిందితుల తరపున మాత్రం ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారని చెప్పారు. రేపటి విచారణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముద్దాయిగా ఉన్నారని, గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో రాత్రి రాహుల్ గాంధీతో, ఉదయం బీజేపీ నేతలతో, మంత్రులతో తిరుగుతారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నిన్న బయటకు వచ్చినందనే రెండో విడత రైతు భరోసా నిధులు విడుదల చేశారని విమర్శించారు. తెలంగాణలో యూత్ సచ్చిపోయిన్రా..?.. జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరికపై కవిత సంచలన వ్యాఖ్యలు.. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సిన సొమ్మును పంట చేతికి వచ్చాక ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి సభలను చూస్తే సీఎంకు, కేసీఆర్ కు ఉన్న ప్రజాబలం ఏంటో తెలిసి పోయిందన్నారు. ముఖ్యంగా రాబోయేది మరల బీఆర్ఎస్ ప్రభుత్వమే అని హరీష్ రావు జోస్యం చెప్పారు.

## కేరళలో ఘోర విషాదం...

మొదటిపేజీ తరువాయి – జరిగిన భారీ పేలుడులో 13 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. భారతదేశంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన ఆలయ ఉత్సవాల్లో ఒకటైన త్రిస్సూర్ పూరం కోసం బాణసంచా సిద్ధం చేస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. పేలుడు ధాటికి భారీగా మంటలు ఎగసిపడి, ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకోవడంతో కార్మికులు, స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ప్రతి ఏటా మలయాళ నెల 'మాడం'లో పూరం నక్షత్రం రోజున త్రిస్సూర్‌లోని వడక్కునాథన్ ఆలయంలో ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఆసియాలోనే అతిపెద్ద పండుగల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఈ వేడుకకు పది లక్షలకు పైగా భక్తులు హాజరవుతారు. ఈ ఉత్సవాల్లో బాణసంచా ప్రదర్శన చాలా ప్రత్యేకం. దీనికోసం సిద్ధం చేస్తున్న షెడ్‌లోనే ప్రమాదం సంభవించింది. ఈ ఘటనపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. అవసరమైతే ఇతర రాష్ట్రాల నుంచి నిపుణులైన వైద్యులను రప్పిస్తామని ఆయన అన్నారు. పోలీస్, ఫైర్, ఆరోగ్య, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల సమన్వయంతో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం త్రిస్సూర్ మెడికల్ కాలేజీలో 13 మంది చికిత్స పొందుతున్నారని, వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. బాణసంచా నిల్వ, నిర్వహణలో భద్రతా లోపాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ విషాద ఘటనతో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఈ ఉత్సవాలపై విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్





## తెలంగాణ గ్రామీణ ప్రాంతాల

## పేద ప్రజలకు లైఫ్ లైన్ ఆర్టీసీ..

## ఆర్టీసీ సంస్థ పరిరక్షణ,ప్రజా శ్రేయస్సు దృశ్య ఆర్టీసీ

## కార్మికులు సమ్మె విరమించాలని విజ్ఞప్తి చేస్తున్న..

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 22-26:** ఆర్టీసీ లో రోజుకు 65 లక్షల మంది ప్రయాణికులు అందులో 40 లక్షల మంది మహిళా ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు.వారు ఉద్యోగ రీత్యా,విద్యా,వైద్య అవసరాలకు ప్రయాణం చేస్తున్నారు ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన 32 అంశాల్లో 29 అంశాలకు ప్రభుత్వం పరిష్కరించడానికి సిద్ధంగా ఉంది మిగిలిన మూడు అంశాలపై చర్చిస్తున్నాం. మేము రాగానే వేసిన మొట్ట మొదటి కమిటీ సీనియర్ ఐఏఎస్ లతో వేశాం.. అధికారుల కమిటీ తో ఐదు గంటలపైగా చర్చిస్తుండగానే సమ్మెకు పోతున్నామని మధ్యలో వెళ్లిపోవడం ఇది కుట్ర లో భాగమే ఇటీవల జగిత్యాల సభలో మహా లక్ష్మీ ప్రయాణం కేసీఆర్ అవహేళన గా మాట్లాడారు ... వెంటనే ఆర్టీసీ పై కుట్రలో భాగంగానే గతంలో యూనియన్ అధ్యక్షుడు గా ఉన్న హరీష్ రావు సమ్మె పై కార్మికులను ప్రోత్సహించారు.. మహా లక్ష్మీ పథకాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారు ఉప ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో లేరు ఆర్టీసీ డిమాండ్స్ పై చర్చిస్తున్నాని అధికారులు చెప్పారు.. అయిన వినకూడదనే ఎవరితో ఫోన్ లో మాట్లాడి సమ్మె కి వెళ్ళారు ఆర్టీసీ కార్మికులకు 2013 బాండ్స్ 280 కోట్లు ఇచ్చాం..1134 మందికి కారుణ్య నియామకాలు ఇచ్చాం. రాష్ట్ర రవాణా శాఖ పక్షాన పని భారం లేకుండా కార్మిక చట్టాలు లోపలే చేశాం.. గతంలో 12 గంటలు వాహనం నడపడం వల్ల మరునాడు హాఫ్ ఉండేది.. వాళ్ళ ఎలా అంటే అలా చేయడానికి సిద్ధంగా ఉన్నాం.. మేమే పని భారం లేకుండా చేయాలని చూస్తున్నాం.. మేము శ్రమ దోపిడి చేయదలచుకోలేదువిలీనం ,యూనియన్ ల అంశాలపై ప్రభుత్వం పరిగణన లో ఉందిప్రభుత్వం నెలకి ఆర్టీసీకి 300 కోట్ల ,అవసరమైనప్పుడు 400 కోట్లు ఎంత అవసరం ఉంటే అంత ఇస్తుంది ఆర్టీసీ లో సర్వీసు నుండి రిమూవ్ అయిన వారికి 250 మందికి పైగా ఉద్యోగాలు ఇస్తున్నాం.. పేద ప్రజల లైఫ్ లైన్ ఆర్టీసీ ..ఆర్టీసీ నిర్వీర్యం చేసే కుట్రలు చేయద్దు. పేద ప్రజల రవాణా వ్యవస్థ బాగుండాలి ,పని చేస్తున్న 40 వేల కుటుంబాల ఉద్యోగుల బాగుండాలి నిరసనలు చెప్పే వారు బస్ డిపో లు చేసుకోండి.. ప్రజలను ఇబ్బంది పెట్టవద్దు మేము ఏర్పడిన తరువాత మొదటి కమిటీ వేశాం..మేము కమిటీ కి 4 వారాల సమయం అడిగాం.. ప్రభుత్వం తో కూర్చొని మాట్లాడాల్సిన అంశాలు నాయకత్వం వహించిన వారు రిటైర్డ్ అయిన వారు ,ఉద్యోగాలు చేయని వారు ఉన్నారు.. గత ప్రభుత్వం ఆర్టీసీ నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరించింది.. ఎలాంటి సంప్రదింపులు లేకుండా ఎండీ కి , ప్రిన్సిపల్ సెక్రటరీ కి తెలియకుండా ఆదరభదార గా విలీనం అంశాన్ని తెచ్చారు ఫైనాన్స్ మినిస్టర్ దగ్గరకు రండి కూర్చొని మాట్లాడడం. మహా లక్ష్మీ పథకం నచ్చినంత మాత్రాన మీరు ఆర్టీసీ పై కుట్రలు చేస్తున్నారు రాజకీయ వ్యూహంగా దెబ్బ కొట్టే ప్రయత్నం చేస్తున్నారు.. పేద ప్రజల ప్రయాణానికి సంబంధించి ఉద్యోగులకు నాయకత్వం వహిస్తున్న వారు సంస్థ పరిరక్షణ దృశ్య ,ప్రయోజన దృశ్య సమ్మె విరమించాలి అధికారులు ఆర్టీసీ కార్మికులు సమ్మె కి పోతున్నారని ఊహించలేదు.. డిప్యూటీ సీఎం చెన్నై లో ఉండడం వల్ల మాట్లాడలేకపోయం.. డిపో వారిగా సమీక్ష చేసి పని ఒత్తిడి ఉన్న దగ్గర తగ్గించేందుకు సిద్ధం.. మేము కింది స్థాయి నుండి వచ్చాం..ఆర్టీసీ కుటుంబాల తో 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో అనేక సార్లు ఇంటరాక్ట్ అయ్యారు. ఉద్యోగస్థులు అక్కా చెల్లెలు ,అన్న దమ్ములు ప్రజలకు ఇబ్బందులు లేకుండా వ్యవహరించాలి.. 29 అంశాలపై వెంటనే మేము టేబుల్ చేయడానికి సిద్ధంగా ఉన్నాం.. ఇప్పటికిప్పుడు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాం..ఆర్థిక పరమైన అంశాలను కూడా ప్రభుత్వం భారం మోయడానికి సిద్ధంగా ఉంది.. విలీనం ,సంఘాల ఏర్పాటు , పీఆర్సీ కూడా ప్రభుత్వం పరిష్కరిస్తుంది..మూడు సాంకేతిక అంశాలపై కమిటి రిపోర్ట్ అందిస్తుంది అధికారుల సంప్రదింపులు కొనసాగుతుండగానే కమిటీ లోని వికాస్ రాజ్ ,దాన కిషోర్ ,సందీప్ కుమార్ సుల్తానియ మీ అంశాలపై సానుకూల దృక్పథంతో ఉండేవారు. ఒకటో తారీఖు జీతాలు ఇస్తున్నాం.. పెండింగ్ బకాయిలు చెల్లిస్తున్నాం.. సమ్మె దృశ్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాం.. గత ప్రభుత్వం యూనియన్ లను రద్దు చేసినప్పుడు ఎందుకు అడగలేదు ఈవీ బస్సులు 2018 లో స్టార్ట్ అయ్యాయి.. అది కేంద్ర ప్రభుత్వ స్కీమ్..ముఖ్యమంత్రి లేఖ రాశారు.. ఈవీ బస్సుల కారణంగా ఒక్క ఆర్టిసి ఉద్యోగి నీ కూడా తొలగించం . దేశ వ్యాప్తంగా 14 వేల బస్సులు ఇస్తుండగా తెలంగాణ కి 2 వేల బస్సులు ఇస్తున్నారు.. కాలుష్యాన్ని తగ్గించడానికి ఈవీ బస్సులు తీసుకొస్తున్నారు. ఆర్టీసీ అనేక సంస్కరణలు తీసుకొస్తుంది. బేషరతుగా సమ్మె విరమించండి.. మీ సమస్యలు పరిష్కారం చేయడానికి సిద్ధం ఉన్నాం. ప్రతిపక్ష పార్టీకి కావాల్సింది దోపిడీ మేము వచ్చిన తర్వాత 2800 బస్సులు కొనుగోలు చేశాం.. 2017 పీఆర్సీ ఇచ్చాం.. 2013 బాండ్స్ 280 కోట్లు ఇచ్చాం. సర్వీసు నుండి శాశ్వతంగా రిమూవ్ అయిన వారికి 250 మందికి ఉద్యోగాలు ఇచ్చాం. మూడు సంవత్సరాల పిరియడ్ ను 2 సంవత్సరాలకు తగ్గించాం. ఆర్టీసీ డిపో లు ఎవరి సొత్తు కాదు . హైదరాబాద్ లో ఇబ్బందులు కలగకుండా ఎంఎంటీఎస్, మెట్రో సర్వీసులు ఫ్రీక్వెన్సీ పెంచాలని చెప్పాం. ఆర్టీసీ ఉద్యోగులను రవాణా శాఖ మంత్రి గా కోరుతున్న. మీ నిరసన ప్రజాస్వామికంగా ప్రభుత్వం గురించే విధంగా ఉండాలి.. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ,హరీష్ రావు ఆర్టీసీ సమ్మె తో రాక్షసానందం పొందడం ,మహిళా ప్రయాణికులను ఇబ్బంది కలగజేయవద్దు.. తెలంగాణ అక్కా చెల్లెలు దాదాపు 300 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేసి 10 వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారు.

# మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన జనసేన నాయకులు: ప్రేమ కుమార్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 22-26:** జనసేన పార్టీ పి ఎ సి ఛైర్మన్ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ తండ్రి, మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు పరమపదించారనే దుఃఖవార్త తెలిసిన వెంటనే, జనసేన నాయకులు జూబ్లీ హిల్స్ లోని వారి నివాసానికి చేరుకుని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ , మల్కాజ్‌గిరి కార్పొరేషన్ కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ , జనసేన నాయకులు కొల్లా శంకర్ , పోలేబోయిన శ్రీనివాస్ కలిసి మనోహర్ ని పరామర్శించి, మనోధైర్యం చెప్పి, సానుభూతి వ్యక్తం చేరారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, వారి కుటుంబానికి ఈ లోటు తీరనిదని, కానీ భాస్కర్ రావు సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి భాస్కర్ రావు రాష్ట్ర రాజకీయాలలో విశిష్టమైన స్థానం సంపాదించారని, ప్రజాసేవలో ఆయన చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని కొనియాడారు. ఆయన మరణం రాష్ట్రానికి పెద్ద లోటు అని అభిప్రాయపడి, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు అందరూ కలసి భాస్కర్ రావు పర్దీవ దేహానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు.

# నారాయణఖేడ్ లో ఆర్టీసీ కార్మికుల సమ్మెబాట

## నేడు బస్సులు బంద్ - ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు

## ఆర్టీసీ డిపోలో ఎక్కడికి అక్కడే నిలిచిపోయిన బస్సులు





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 22-26:** నారాయణఖేడ్ నియోజకవర్గం అన్ని మండలాలకు ప్రధానంగా సంగారెడ్డి, జోగిపేట్ హైదరాబాద్ రూట్ వ్యాప్తంగా టీజీఎస్ ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. సమస్యలు పరిష్కరించాలంటూ ప్రభుత్వంతో నిన్న(మంగళవారం) జరిగిన చర్చలు విఫలం కావడంతో అర్ధరాత్రి నుంచే బస్సులను నిలిపివేశారు కార్మికులు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాల్సిందే అంటూ ఆర్టీసీ జేఏసీ సమ్మె సైరన్ మోగించింది. దీంతో బస్సులన్నీ డిపోలకే పరిమితం అయ్యాయి. సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ పట్టణ కేంద్రంలో ఆర్టీసీ డిపోలో బస్సులను పూర్తిగా నిలిపివేశారు. కార్మికులు సమస్యలను ముగించి డిపోలో తెల్లవారుజామునుండే బంద్ పాటించారు. ముందస్తు చర్యగా పోలీసులు డిపోలో మోహరించారు. ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతో ప్రజలు నారాయణఖేడ్ బస్టాండ్ లో ఉదయం నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కాగా, ఎన్నికల వేళ కాంగ్రెస్ ఇచ్చిన 32 హామీలను నెరవేర్చాలని ఆర్టీసీ కార్మికులు సమ్మె బాట పట్టారు..

# దివ్యాంగులను పట్టించుకోని జిల్లా సంక్షేమ శాఖ అధికారులు

## మేకల అశోక్ కుమార్ ముదిరాజ్.

శేరిలింగంపల్లి **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 22-26:** రంగారెడ్డి జిల్లా సంక్షేమ శాఖ అధికారులు దివ్యాంగులను పట్టించుకోవడంలేదని తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్. శేరిలింగంపల్లి దివ్యాంగుల సమైక్య సంఘం సమావేశంలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. పలు సమస్యల కోసం దివ్యాంగులు 70 80 కిలోమీటర్ల దూరం నుండి. ఇబ్బందులు పడుతూ. జిల్లా కార్యాలయానికి వచ్చినప్పటికీ సంక్షేమ శాఖ అధికారిని ఎల్ శ్రీలత సూపర్డెంట్ ఇమామ్ దివ్యాంగులకు అందుబాటులో ఉండరని ఉన్న సమస్యలు తెలిపినప్పటికీ వారు చేసేది. ఏమీ లేదన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా రంగారెడ్డి జిల్లా సంక్షేమ శాఖ అధికారులు దివ్యాంగుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ చిన్న చూపు చూస్తున్నారని దివ్యాంగులను పట్టించుకోవడం లేదన్నారు. అనేకసార్లు ఆర్ పి డబ్ల్యు డి జిల్లా వికలాంగుల కమిటీ వేయాలని వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. అన్ని జిల్లాలో కమిటీలు ఉన్నప్పటికీ రంగారెడ్డి జిల్లాలో 10 సంవత్సరాల నుండి. కమిటీ లేదన్నారు. జిల్లా కలెక్టర్ తెలంగాణ వికలాంగుల శాఖ కమిషనర్ శైలజ కమిటీ వేయాలని సంక్షేమ శాఖ అధికారులకు చెప్పినప్పటికీ కమిషనర్ మాటలను కూడా లెక్కచేయకుండా ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నారని తెలిపారు. పక్క జిల్లా హైదరాబాద్ సంక్షేమ శాఖ ను చూసి నేర్చుకోవాలన్నారు. హైదరాబాద్ జిల్లా అధికారులు దివ్యాంగుల సమస్యల కోసం ఏకంగా వాట్సాప్ నంబర్ పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్ దరుగుపల్లి రాజు ఆరిఫ్ సదానందం తదితరులు పాల్గొన్నారు.



# జేఎన్‌టీయూహెచ్‌లో భద్రతా లోపాలపై తీవ్ర ఆందోళన - పితాని సందీప్ గౌడ్

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 22-26:** లో భద్రతా వ్యవస్థపై గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న అనేక అనుమానాస్పద అంశాలు మరియు భద్రతా లోపాలపై ఈ క్రింది అంశాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాము.

ముఖ్య అంశాలు:

1. 2015 సంవత్సరంలో, అప్పటి ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్ శ్రీమతి శైలజా రామయ్యర్ హయాంలో శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థను జేఎన్‌టీయూహెచ్‌లో భద్రతా సేవల కోసం నియమించారు. అయితే సాధారణంగా ఇలాంటి ఒప్పందాలు ప్రతి సంవత్సరం కి ఒకసారి లేదా కనీసం రెండు సంవత్సరాలకు ఒకసారైనా రీన్యువల్ చేయాల్సి ఉంటుంది.

2. 2015 నుండి ఇప్పటివరకు కేవలం 2019 సంవత్సరంలో మాత్రమే ఈ సెక్యూరిటీ కాంట్రాక్ట్ రీన్యువల్ జరిగినట్లు తెలుస్తోంది. ప్రతి సంవత్సరం రీన్యువల్ ఎందుకు జరగలేదు అన్నది పెద్ద ప్రశ్నగా మారింది.

3. గత 11 సంవత్సరాలుగా ఒక్కసారి కూడా కొత్త టెండర్ వేయకుండా అదే సెక్యూరిటీ ఏజెన్సీని కొనసాగించడం పారదర్శకతపై అనుమానాలు కలిగిస్తోంది.

4. సుమారు 200 మందికి పైగా సెక్యూరిటీ సిబ్బంది శ్రీ కార్తికేయ సెక్యూరిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో పనిచేస్తున్నారు. కానీ వీరి పని విధానం, నియమ నిబంధనలు, పర్యవేక్షణ వ్యవస్థలపై స్పష్టత లేదు.

5. శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సంస్థ మేనేజర్/ఓనర్ రాజశేఖర్ రెడ్డి యూనివర్సిటీలో జరిగే అక్రమ కార్యకలాపాలు, ముఖ్యంగా రాత్రి సమయంలో జరిగే గొడవలు, నాన్-బోర్డర్స్ మరియు పాసౌట్ విద్యార్థులు ఐడి కార్డులు లేకుండా క్యాంపస్‌లోకి రావడం వంటి అంశాలకు బాధ్యత వహించాలి.





6. వీరబాబు అనే సెక్యూరిటీ సూపర్‌వైజర్ / అసిస్టెంట్ మేనేజర్ ఈ కార్యకలాపాలను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కాబట్టి ఆయనే కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది.

7. కొన్ని విద్యార్థి నాయకులను మేనేజ్ చేస్తూ, ప్రతి నెలా లక్షల రూపాయలు సెక్యూరిటీ ఏజెన్సీ చెల్లిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీని ద్వారా వారికి నచ్చిన వారిని ఎప్పుడైనా క్యాంపస్‌లోకి అనుమతించడం జరుగుతోంది. అలాగే క్యాంపస్‌లో ఎవరు వస్తున్నారు, ఎవరు వెళ్తున్నారు అన్న సమాచారాన్ని కూడా పంచుతున్నట్లు సమాచారం.

8. నాన్-బోర్డర్స్ క్యాంపస్‌లోకి వచ్చి మద్యం సేవించడం, విద్యార్థుల మధ్య గొడవలు పెట్టడం, విద్యార్థులను కొట్టడం వంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. ఇది యూనివర్సిటీ ప్రతిష్టకు భంగం కలిగిస్తోంది.

9. ఇంత పెద్ద టెక్నాలజికల్ యూనివర్సిటీలో మెయిన్ గేట్ వద్ద సరైన సెక్యూరిటీ మెషిన్లు, బ్యాగ్ స్కానింగ్ మెషిన్లు లేకపోవడం పెద్ద లోపం. రాత్రి సమయంలో వచ్చే వారి బ్యాగులను చెక్ చేయడం లేదు. స్కానింగ్ మెషిన్ ఉంటే కొన్ని సెకన్లలోనే చెకింగ్ పూర్తవుతుంది. క్యాంపస్‌లోకి మద్యం బాటిళ్లు రావడానికి ఇదే ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

10. ఇటీవల ఒక వారం క్రితం జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీకి బాంబ్ థ్రెట్ రావడం వేలాది మంది విద్యార్థుల్లో తీవ్ర భయాందోళనలు కలిగించింది. ఇది యూనివర్సిటీలో భద్రతా లోపాలు ఉన్నాయని స్పష్టంగా సూచిస్తుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన భద్రతా చర్యలు తీసుకోవాలి.

11. ఇలాంటి పరిస్థితుల్లో యూనివర్సిటీ భద్రతను పటిష్టం చేయడానికి వెంటనే కొత్త టెండర్ ప్రక్రియ చేపట్టాలి, భద్రతా సిబ్బందిపై కఠిన పర్యవేక్షణ ఉండాలి, ఆధునిక భద్రతా పరికరాలు ఏర్పాటు చేయాలి మరియు అన్ని అక్రమ కార్యకలాపాలపై పూర్తి స్థాయి విచారణ జరపాలి.

**డిమాండ్లు:**

శ్రీ కార్తికేయ సెక్యూరిటీపై పూర్తి స్థాయి విచారణ

కొత్త టెండర్ ప్రక్రియ చేపట్టడం

క్యాంపస్‌లో ఆధునిక భద్రతా పరికరాల ఏర్పాటు

రాత్రి భద్రతా చర్యలు పెంపు

అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు

ఈ అంశాలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

# బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మున్సిపల్ కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు







**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 22-26:** ప్రధానంగా కూకట్పల్లి నియోజకవర్గంలో ఇటీవల కొన్ని ప్రాంతాల్లో రోడ్డు పక్కన వ్యాపారం చేసుకుంటూ.. జీవనం సాగిస్తున్న నిరుపేదలను సి యం సి వారు తొలగించడంతో వారు రోడ్డున పడ్డారు.. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉందని వారికి ప్రత్యామ్నాయంగా ఇతర ప్రదేశాలలో అవకాశం కల్పించి తదుపరి వారి ప్రస్తుత చిరు వ్యాపారాలు తొలగించాలని సూచించారు. ప్రత్యామ్నాయం చూపకుండా వారిని రోడ్డుపాలు చేస్తే మునిసిపల్ కార్యాలయం ఎదుట భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ఈ విషయాన్ని ఇప్పటికే కమిషనర్ కి తెలియజేశామని వారు సానుకూలంగా స్పందించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. కూకట్పల్లి లాంటి రద్దీ ప్రాంతాల్లో గడిచిన 20-30 ఏళ్లుగా రోడ్డుపక్కన చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ పూలు పళ్ళు వంటివి అమ్ముకుంటూ వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారని.. అటువంటివారిని అర్ధాంతరంగా రోడ్డుమీద పడేసి వారి జీవనోపాధికి గండి కొట్టడం దారుణమని.. మానవీయ కోణంలో ఆలోచించి తిరిగి వారికి వ్యాపారాలు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు... అదేవిధంగా కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. వర్షాకాలం ప్రారంభం అయ్యే లోపు నాలాల పూడికతీత పనులు, రోడ్ల నిర్మాణాల పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు, తూము శ్రవణ్ కుమార్, అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కాలనీలో పోషణ పక్వాడ్ కార్యక్రమం..

## అక్షరాభ్యాసాన్ని ప్రారంభించిన సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు..

తల్లాడ మండలం **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 22-26:** పోషక విలువలతో కూడిన ఆహారాన్ని చిన్నారులకు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తూ చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలు పునాదులుగా నిలుస్తున్నాయని తల్లాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు అన్నారు. బుధవారం తల్లాడ మేజర్ పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం సర్పంచ్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పుట్టే పిల్లలకు జన్యుపరమైన సమస్యలు రాకుండా, భవిష్యత్తులో పిల్లలు అనారోగ్యానికి గురికాకుండా మానసికంగా దృఢంగా ఉండేందుకు గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి సెంటర్ల ద్వారా బలమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. జీరో నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ సెంటర్లలో చేర్పించాలని తద్వారా తల్లిపాలుతో పాటు అంగన్వాడి సెంటర్ లో అందించే పోషక విలువలు ఉన్న ఆహారాన్ని పిల్లలకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క తల్లిని అంగన్వాడి సెంటర్లో ఏ ఏ ఆహారం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. చిన్నారులను ప్రేమగా పలకరిస్తూ ముచ్చటించారు. సమస్యలు ఏమైనా ఉన్నాయని సర్పంచ్ అడిగారు. అందుకు తల్లులు అంగన్వాడి బిల్డింగ్ లేక ఇబ్బందులు పడుతున్నామని బిల్డింగ్ మంజూరయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. అంగన్వాడి బిల్డింగ్ కు అనువైన స్థలాన్ని ఎన్టీఆర్ కాలనీలోని పరిశీలిస్తున్నామని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని కొద్ది రోజుల్లోనే స్థల సమస్యను పరిష్కారం చేసుకొని బిల్డింగ్ నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. 15 రోజులు జరగనున్న పోషణ పక్వాడ కార్యక్రమం గురించి ఏ సీ డీ పీ ఓ నవ్య శ్రీ, సూపర్వైజర్ రోజా అరుణకుమారి గర్భిణులకు, బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, అంగన్వాడీ టీచర్ శైలజ, బాలింతలు గర్భిణీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# రిలీజ్ డేట్ మారడం వల్ల 'పెద్ది' కి నష్టమేంటీ?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ 'పెద్ది'. బుచ్చిబాబు డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన పాటలు సినిమాపై అంచనాల్ని పెంచేసి అభిమానుల్లో సరికొత్త జోష్‌ని నింపాయి. ముందు మార్చి 26న రిలీజ్ కావాల్సిన ఈ మూవీని పవర్ స్టార్ పవన్ కల్యాణ్ 'ఉస్తాద్ భగత్‌సింగ్' కారణంగా వాయిదా వేశారు. ఫైనల్‌గా ఏప్రిల్ 30న రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. అయితే ఈ రోజున కూడా రావడం లేదని, జూన్‌కు వాయిదా పడిందని, జూన్ 26న ఈ మూవీని రిలీజ్ చేస్తున్నారని ప్రచారం మొదలైంది. రీసెంట్‌గా కిరణ్ అబ్బవరం నటించిన -చెన్నై లవ్ స్టోరీ- ఫస్ట్ సింగిల్ రిలీజ్ ఈవెంట్ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిర్మాత ఎస్‌కెఎన్ పెద్ది రిలీజ్ డేట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జూన్ 26న మా సినిమాని రిలీజ్ చేయాలనుకున్నామని, అయితే అదే రోజున -పెద్ది- రిలీజ్ ఉందని సాయి రాజేష్ చెప్పారని, మా సినిమా రిలీజ్ డేట్‌ని త్వరలో ప్రకటిస్తామని చెప్పడంతో అసలు చర్చ మొదలైంది. ధురంధరుడి పై తెలుగు డైరెక్టర్ ఇంట్రెస్టింగ్ పోస్ట్! దీనిపై నెట్టింట చర్చ జరుగుతున్న వేళ ఎస్‌కెఎన్ స్పందించారు. తాను పొరబడ్డానని, -చెన్నై లవ్‌స్టోరీ-ని ఎప్పుడు రిలీజ్ చేద్దాం- అని సాయి రాజేష్ అడిగితే -పెద్ది-ని జూన్ 26న రిలీజ్ చేస్తున్నట్టుగా ట్వీట్‌లు కనిపిస్తున్నాయి. అందుకే ఆ మేకర్స్ ప్రకటించే వరకు నువ్వు మన సినిమా రిలీజ్ డేట్ ప్రకటించకు- అన్నారు. నేను ఫంక్షన్ హడావిడిలో ఉండి పెద్ది రిలీజ్ డేట్ ఫిక్స్ చేశారేమో అనుకుని ఆ డేట్‌కి చెన్నై లవ్‌స్టోరీ రాదని చెప్పా- అంటూ కవర్ చేసుకునే ప్రయత్నం చేశారు. ఎప్పుడంటే? ఈ నేపథ్యంలోనే -పెద్ది- రిలీజ్ డేట్ మారితే నష్టమేంటీ? అనే చర్చ మొదలైంది. గతంలో బాహుబలి-బాహుబలి 2', 'ఆర్ ఆర్ ఆర్' వంటి భారీ పాన్ ఇండియా సినిమాల రిలీజ్ డేట్‌లు చాలా సార్లు వాయిదా పడి ఫైనల్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చాయి. అద్భుతమైన విజయాల్ని సొంతం చేసుకున్నాయి. -పెద్ది- కూడా అంతే అని అభిమానులు నెటిజన్‌లు అభిప్రాయపడుతున్నారు. అయితే సినిమా రిలీజ్ వాయిదా పడితే కొంతలో కొంత చిన్న సినిమాలు, టైర్ టు హీరోల చిత్రాలకు మాత్రం కొంత ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడుతుంది. సల్మాన్ సరసన  దిల్ రాజు బిగ్ ప్లాన్ -పెద్ది-కి డైరెక్ట్‌గా కలిగే నష్టం ఏంటంటే పాటలతో వచ్చిన క్రేజ్ కొంత వరకు తగ్గుతుంది. ఇక ఇతర సినిమాల విషయానికి వస్తే పెద్ది వస్తుందా? అని ముందడుగేసే చిన్న సినిమాలు,టైర్ 2 హీరోల చిత్రాలు ప్రమోషన్స్ చేసుకుని తీరా రాదనుకున్న సినిమా వచ్చేస్తుందంటే మళ్లీ తమ సినిమాలని వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. అంతే కాకుండా అప్పటి వరకు చేసిన ప్రమోషనల్ ఖర్చు అంతా వృధా అవుతుంది. దీని వల్ల చిన్న చిత్రాల, టైమ్ 2 సినిమాల మేకర్స్ చాలా వరకు నష్టపోయే ప్రమాదం ఉంది. ఇదంతా జరగొద్దంటే -పెద్ది- రిలీజ్ విషయంలో మేకర్స్ పూర్తి క్లారిటీతో నిర్ణయం తీసుకుని ఈ రోజునే పక్కాగా వస్తున్నామని ప్రకటిస్తే ఎవరికి ఎలాంటి నష్టం ఉండదు.





# ధురంధరుడి పై తెలుగు డైరెక్టర్ ఇంట్రెస్టింగ్ పోస్ట్!

రణవీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ -ధురంధర్ 2- ప్రపంచ వ్యాప్తంగా వసూళ్ల ప్రభంజనం సృష్టిస్తోంది. విడుదలైన 12 రోజుల్లోనే చాలా వరకు రికార్డుల్ని సమం చేస్తూ సంచలనాల దిశగా పయనిస్తోంది. ఇప్పటి వరకు వరల్డ్ వైడ్‌గా రూ.1400 కోట్ల మైలురాయిని చేరుకుని ఫస్ట్ పార్ట్ వసూళ్లని క్రాస్ చేసింది. ఈ స్థాయి వసూళ్లతో -ధురంధర్ 2- అత్యధిక వసూళ్లని రాబట్టిన ఇండియన్ సినిమాల్లో నాలుగవ స్థానాన్ని సొంతం చేసుకుంది. రానున్న రోజుల్లో దీని స్పీడు చూస్తుంటే ఫస్ట్ ప్లేస్‌కు చేరుకోవడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఓ పక్క వసూళ్ల వర్షం కురిపిస్తున్న ఈ సినిమాపై ప్రాపగాండ మూవీ అంటూ ప్రచారం మొదలైంది. పలువురు కోలీవుడ్ డైరెక్టర్లు ఈ సినిమాపై తమ అక్కసుని వెళ్లగక్కుతూ నెట్టింట విమర్శలకు గురవుతున్నారు. సినిమా రిలీజ్ డే నుంచి టాలీవుడ్ స్టార్స్, స్టార్ డైరెక్టర్స్ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. కోలీవుడ్‌కు చెందిన స్టార్స్ కూడా ప్రశంసలు కురిపించినా వెట్రిమారన్, పా. రంజిత్ లాంటి దర్శకులు మాత్రం ఈ సినిమాపై విషం చిమ్ముతూ విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఎప్పుడంటే? రీసెంట్‌గా ప్రముఖ బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ ఈ సినిమాపై ప్రశంసల వర్షం కురిపిసకతూనే ప్రాపగాండ అంటూ ప్రచారం చేస్తున్న వారికి చురకలు అంటించారు. అలాంటి వారిని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదంటూ లైట్ తీసుకున్నారు. దర్శకుడు ఆదిత్యధర్‌తో పాటు హీరో రణ్ వీర్ సింగ్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సినిమాని విమర్శించే వారి ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానంటూ వ్యగ్యాస్త్రాలు సంధించారు. దీంతో అనుపమ్ ఖేర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. దిల్ రాజు బిగ్ ప్లాన్ ఇదిలా ఉంటే తెలుగు స్టార్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ ఈ సినిమాపై ప్రశంసల వర్షం కురిపించారు. సోషల్ మీడియా ఇన్ స్టా వేదికగా స్టోరీస్‌లో సినిమాపై స్పందిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. -ధురంధర్ 2- ప్రారంభంలో.., ముగింపులో ఆదిత్యధర్ ప్రతిభ ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. యాక్షన్, పేలుళ్లకు అతీతంగా తల్లి కౌగిలి, ఆ కౌగిలి కోసం పడే ఆరాటం మనసును తాకుతాయి. రణ్‌వీర్ సింగ్ ఎప్పుడూ తన పాత్రలలో లీనమైపోతాడు. ఎప్పటికప్పుడు తన ప్రమాణాలను పెంచుతూనే ఉంటాడు. భారత దేశంలో అత్యధిక వసూళ్లని సాధించిన చిత్రంగా నిలిచినందుకు చిత్ర బృందానికి ప్రత్యేక అభినందనలు- అని షేర్ చేశారు. దీనికి సంబంధించిన ఇన్ స్టా పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. నాగ్ అశ్విన్ ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో కల్కి 2-ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం దీనికి సంబంధించిన షూటింగ్ శర వేగంగా జరుగుతోంది. ప్రభాస్‌కు సంబంధం లేకుండా జరిగే కీలక ఘట్టాలను అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్‌లపై చిత్రీకరిస్తున్నారు. ప్రభాస్ కూడా ఈ షూట్‌లోకి ఎంటరయ్యాడు. పార్ట్ 1కి మించి పార్ట్ 2 ఉంటుందని, అసలు కథ అంతా ఇందులోనే ఉందని తెలుస్తోంది.



# ప్రభాస్‌తో మళ్లీ అదే సమస్య...!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గత ఏడాది ఒక్క సినిమాను విడుదల చేయలేక పోయాడు, అయితే ఈ ఏడాది ఆరంభంలోనే రాజా సాబ్ సినిమాతో వచ్చాడు. మారుతి దర్శకత్వంలో రూపొందిన రాజాసాబ్ సినిమా డిజాస్టర్‌గా నిలిచిన విషయం తెల్సిందే. గత ఏడాది లోటును ఈ ఏడాది రెండు సినిమాలతో భర్తీ చేయాలని ప్రభాస్ అనుకున్నాడు. గత పదేళ్లుగా ప్రభాస్ ఏడాదికి రెండు సినిమాల చొప్పున చేయాలి అనుకుంటున్నట్లుగా చెప్పుకొచ్చాడు. కానీ ప్రతి సారి ఏదో ఒక కారణంతో సినిమాలు వాయిదా పడటం, షూటింగ్ ఆలస్యం కావడం జరుగుతుంది. ఈ ఏడాదిలో ఫౌజీ సినిమాతో ప్రభాస్ రావాలనే పట్టుదలతో ఉన్నాడు. ఒక వైపు ఫౌజీ సినిమాను చేస్తూనే మరో వైపు సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో స్పిరిట్ సినిమాను మొదలు పెట్టాలని ప్రభాస్ అనుకున్నాడు. కానీ అలా జరిగే పరిస్థితి లేదని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.

**స్పిరిట్ మూవీ షూటింగ్...**

ప్రభాస్ గత ఏడాది నుంచి స్పిరిట్ సినిమా షూటింగ్‌ను హోల్డ్‌లో పెడుతూ వచ్చాడు. ఇప్పుడు ప్రభాస్ తన దృష్టిని ఫౌజీ పై పెట్టాడు. స్పిరిట్ సినిమా కోసం సందీప్ వంగ బల్క్ డేట్లు కావాలని కోరాడని, అందుకు ప్రభాస్ ఓకే చెప్పాడని ఆ మధ్య వార్తలు వచ్చాయి. అయితే ఫౌజీ షూటింగ్ పూర్తి అయితే తప్ప ఇప్పుడు ప్రభాస్ బల్క్ డేట్లు ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే స్పిరిట్ సినిమా మొదలు పెట్టడానికి ఇంకా చాలా సమయం పడుతుందని సమాచారం అందుతోంది. ప్రభాస్‌తో ఏ సినిమా మొదలు పెట్టినా ఇదే పరిస్థితి అంటూ ఇండస్ట్రీలో కొందరు చెవులు కొరుక్కుంటున్నారు. ఎక్కువ సినిమాలు కమిట్ కావడం, వాటికి సరైన సమయంలో డేట్లు ఇవ్వలేక పోవడం అనేది ప్రభాస్‌కి కామన్ అయ్యింది అంటూ కొందరు విమర్శలు చేస్తున్నారు. సందీప్ వంటి దర్శకుడిని దాదాపుగా రెండేళ్లు ఖాళీగా కూర్చోబెట్టిన ఘనత ప్రభాస్ కి దక్కిందని మరికొందరు ట్రోల్ చేస్తున్నారు.

బాలీవుడ్‌లో యానిమల్ తర్వాత...యానిమల్ సినిమాతో పాన్ ఇండియా రేంజ్‌లో ముఖ్యంగా బాలీవుడ్‌లో సంచలనం సృష్టించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తన తదుపరి సినిమాను ఎప్పుడో ప్రకటించాడు. ఆయన ప్రభాస్‌తో కాకుండా మరో హీరోతో తన తదుపరి సినిమాను ప్రకటించి ఉంటే కచ్చితంగా ఇప్పటి వరకు ఆ సినిమా విడుదల అయ్యి ఉండేది అనేది ప్రతి ఒక్కరూ అంటున్న మాట. ప్రతిభావంతుడు అయిన సందీప్ వంగ ఏడాదికి ఒక సినిమా చేస్తే ఇండస్ట్రీ బాగుంటుంది. అలాంటి దర్శకుడు ఇప్పుడు ప్రభాస్ వలలో చిక్కడంతో అటు పోలేక, ఇటు రాలేక అన్నట్లుగా పరిస్థితి మారింది. సందీప్ తో సినిమా అంటే డజను మంది పెద్ద హీరోలు రెడీగా ఉన్నారు. అయినా కూడా సందీప్ మాత్రం ప్రభాస్ కోసం దాదాపు రెండేళ్లుగా ఎదురు చూస్తున్నాడు. ప్రభాస్ తో సినిమా చేయాలి అనుకుంటే ఆ దర్శకుడు కనీసం రెండేళ్లు ఎదురు చూడాల్సిందే అని మరోసారి నిరూపితం అయిందని టాక్.

**ఈ ఏడాదిలోనే ప్రభాస్ ఫౌజీ...**

ప్రభాస్ వరుస సినిమాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకున్నప్పటికీ ఆయన చుట్టూ ఉన్న పరిస్థితులు అనుకూలించడం లేదు. అందుకే ప్రభాస్ మరోసారి స్పిరిట్ సినిమా షూటింగ్ ను వాయిదా వేసే పరిస్థితి ఏర్పడింది అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. ఫౌజీ సినిమాను మరో రెండు మూడు నెలల్లో పూర్తి చేసి అప్పుడు స్పిరిట్ సినిమాకు ప్రభాస్ డేట్లు ఇచ్చే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తుంది. ఆ విషయంలో మరింత స్పష్టత రావాల్సి ఉంది. ప్రభాస్ సినిమాలు ఫ్లాప్ అయినా... ఆయన సినిమాలు కమర్షియల్‌గా నిరాశ పరచినా క్రేజ్ మాత్రం ఏమాత్రం తగ్గదు. ప్రభాస్ సినిమా రాబోతుంది అంటే దేశ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు, ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. అందుకే ఇప్పుడు ఫౌజీ, స్పిరిట్ సినిమాల కోసం దేశ వ్యాప్తంగా ఉన్న సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఫౌజీ 2026 లో విడుదల కానుండగా, స్పిరిట్ మూవీని 2027 లో విడుదల చేస్తామని అన్నారు. ఇంకా షూటింగ్ ప్రారంభం కాలేదు కనుక విడుదల విషయంలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరో రెండు సినిమాలు కూడా ప్రభాస్ నుంచి రావాల్సి ఉన్నాయి. అవి ఎప్పుడు వస్తాయి అనేది క్లారిటీ లేదు.




# మలయాళంలోకి అనుష్క ఎంట్రీ.. 'కథనార్' ట్రైలర్ రిలీజ్!

'బాహుబలి' సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న స్వీటీ అనుష్క శెట్టి, ఇప్పుడు మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. జయసూర్య హీరోగా నటిస్తున్న ఫాంటసీ థ్రిల్లర్ 'కథనార్' చిత్రంతో ఆమె మాలీవుడ్ ప్రేక్షకులను పలకరించబోతున్నారు. తాజాగా విడుదలైన ఈ సినిమా ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నప్పటికీ, తెలుగు ప్రేక్షకులకు మాత్రం కొన్ని సందేహాలను మిగిల్చింది. అనుష్క 50వ సినిమా కావడంతో ఫ్యాన్స్ ఈ ప్రాజెక్ట్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆ విశేషాలేంటో చూద్దాం. ట్రైలర్‌లో అనుష్క మెరుపులు: దాదాపు రెండేళ్ల గ్యాప్ తర్వాత అనుష్క వెండితెరపై కనిపించబోతుండటంతో 'కథనార్' ట్రైలర్ కోసం అందరూ ఎదురుచూశారు. అయితే, చిత్ర యూనిట్ విడుదల చేసిన ట్రైలర్‌లో అనుష్క కేవలం రెండు మూడు షాట్స్‌కే పరిమితం కావడం అభిమానులను కొంచెం నిరాశకు గురిచేసింది. విజువల్స్ పరంగా సినిమా చాలా రిచ్‌గా కనిపిస్తోంది. హారర్, ఫాంటసీ ఎలిమెంట్స్‌తో కూడిన మేకింగ్ హాలీవుడ్ స్థాయిలో ఉంది. అనుష్క లుక్స్ బాగున్నప్పటికీ, ఆమె పాత్ర నిడివి ఎంతవరకు ఉంటుందోననే ఇండస్ట్రీలో చర్చ మొదలైంది. అర్థం కాని తెలుగు డబ్బింగ్: మలయాళంలో రూపొందిన ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో కూడా భారీగా రిలీజ్ చేస్తున్నారు. అయితే, తెలుగు ట్రైలర్‌లో వాడిన పదాలు సగటు ప్రేక్షకుడికి అంతగా అర్థం కావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. డబ్బింగ్ విషయంలో మరింత జాగ్రత్త తీసుకుంటే బాగుండేదనిపిస్తోంది. కంటెంట్ పరంగా ఒక మంత్రగాడి కథలా అనిపిస్తున్నా, కాన్సెప్ట్ క్లియర్‌గా అర్థం కాకపోవడం ఒక మైనస్. కేవలం విజువల్స్ చూసి సినిమాను అంచనా వేయడం కష్టంగా మారింది. ాశ్రీంశీ =ఖుః - మరో టాలీవుడ్ హీరో పెళ్లి.. ఎప్పుడంటే? అనుష్క కెరీర్‌లో మైలురాయి: అనుష్క శెట్టికి ఇది 50వ చిత్రం కావడం విశేషం. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'తో ఫర్వాలేదనిపించినా, గతేడాది వచ్చిన 'ఘాటీ' డిజాస్టర్‌గా మిగిలింది. దీంతో ఈ మలయాళ చిత్రం ఆమెకు చాలా కీలకంగా మారింది. జయసూర్యతో పాటు ప్రభుదేవా, వినీత్ వంటి పేరున్న నటులు ఉండటం ఈ సినిమాకు ప్లస్ పాయింట్. రోజిన్ థామస్ దర్శకత్వంలో వస్తున్న ఈ పీరియడ్ డ్రామా అనుష్కకు పూర్వవైభవం తెస్తుందని ఆమె ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు. దిల్ రాజు బిగ్ ప్లాన్ ప్రస్తుతం వదిలిన ట్రైలర్ ప్రకారం 'కథనార్' జూలై లేదా ఆగస్టు నెలల్లో థియేటర్లలోకి వచ్చే అవకాశం ఉంది. మలయాళంలో ఇలాంటి భారీ బడ్జెట్ ఫాంటసీ సినిమాలు అప్పుడప్పుడు వస్తుంటాయి. అనుష్క క్రేజ్ ఈ సినిమాకు తెలుగు రాష్ట్రాల్లో మంచి ఓపెనింగ్స్ తెచ్చే ఛాన్స్ ఉంది. మరి ఈ 50వ సినిమాతో అనుష్క మళ్ళీ బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతుందో లేదో చూడాలి. ఏదేమైనా స్వీటీని మళ్ళీ వెండితెరపై చూడటం కోసం ప్రేక్షకులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు!

# ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్న టోవినో థామస్.. కారణం ఏంటంటే?



యంగ్ టైగర్ ఎన్టీఆర్, సంచలన దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న ప్రాజెక్ట్‌లో ( 'డ్రాగన్' వర్కింగ్ టైటిల్) మలయాళ స్టార్ హీరో టోవినో థామస్ ఒక కీలకమైన పాత్రలో నటించబోతున్నారంటూ గత కొంతకాలంగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలపై స్పందిస్తూ.. తాను ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు తెలిపాడు టోవినో థామస్. తన తాజా మలయాళ చిత్రం 'పళ్లిచట్టాంబి' ప్రమోషన్స్‌లో పాల్గొన్న టోవినో థామస్ 'డ్రాగన్' సినిమాలో తాను నటించడం లేదని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ -- ప్రశాంత్ నీల్ సినిమాలో నటించాలనే ఆశ తనకు బలంగా ఉన్నప్పటికీ, తాను ఒప్పుకున్న ఇతర సినిమాల వల్ల డేట్స్ కేటాయించడం సాధ్యపడలేదని ఆయన వివరించారు. ఈ కాల్‌షీట్ల సమస్య కారణంగానే ఇంతటి భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు. 'డ్రాగన్' చిత్రంలో టోవినో ఒక పవర్‌ఫుల్ విలన్ రోల్‌లో గానీ, లేదా హీరోకి సమానమైన ఒక బలమైన పాత్రలో గానీ కనిపిస్తారని అంతా భావించారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్ ఎపిసోడ్స్‌తో మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. టోవినో థామస్ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడంతో, ఆయన కోసం అనుకున్న ఆ పవర్‌ఫుల్ పాత్ర కోసం మరోకరిని ప్రశాంత్ నీల్ తీసుకున్నట్లు సమాచారం.

# సల్మాన్ సరసన లేడీ సూపర్ స్టార్..




బాలీవుడ్ భాయ్‌జాన్ సల్మాన్ ఖాన్, తెలుగు దర్శకుడు వంశీ పైడిపల్లి కలయికలో రాబోతున్న క్రేజీ ప్రాజెక్ట్ ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై 63వ సినిమాగా (ాఎజ63) దీన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. నిన్ననే ఈ ప్రాజెక్ట్ గురించి అధికారిక ప్రకటన రాగా, అప్పుడే ఈ సినిమాకు సంబంధించిన మరో భారీ అప్‌డేట్‌ను చిత్ర యూనిట్ బయటపెట్టింది. ఈ క్రేజీ యాక్షన్ డ్రామాలో హీరోయిన్ ఎవరనే సస్పెన్స్‌కు మేకర్స్ తెరదించారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో కొత్త రకం కథల ట్రెండ్ నడుస్తోంది. ఈ నేపథ్యంలో వంశీ పైడిపల్లి లాంటి కమర్షియల్ దర్శకుడు సల్మాన్ ఖాన్ స్టార్ ఇమేజ్‌ను ఎలా వాడుకుంటారనే చర్చ జరుగుతోంది. కేవలం యాక్షన్ మాత్రమే కాకుండా, సినిమాలో ఫీమేల్ లీడ్ పాత్రకు కూడా చాలా ప్రాధాన్యత ఉందని సమాచారం. అందుకే ఈ పాత్ర కోసం ఏరికోరి ఒక పాపులర్ స్టార్‌ను ఎంపిక చేశారు. ఈ సినిమాలో సల్మాన్ సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార నటించబోతున్నారు.?నయనతార ఇప్పటికే షారుఖ్ ఖాన్ 'జవాన్' సినిమాతో బాలీవుడ్ ఆడియన్స్‌కు బాగా దగ్గరయ్యారు. ఇప్పుడు సల్మాన్ ఖాన్‌తో నటిస్తుండడంతో ఈ ప్రాజెక్ట్ రేంజ్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లింది. వంశీ పైడిపల్లి తన సినిమాల్లో హీరోయిన్ల పాత్రలను చాలా హుందాగా, పవర్‌ఫుల్‌గా డిజైన్ చేస్తారనే పేరుంది. అందుకే నయనతార లాంటి టాలెంటెడ్ నటి ఈ ప్రాజెక్టులోకి రావడం సినిమాకు పెద్ద బలం అని చెప్పొచ్చు. సల్మాన్ నయన్ కాంబినేషన్ వెండితెరపై ఎలా ఉంటుందో చూడాలని ఫ్యాన్స్ అప్పుడే ఆసక్తి చూపిస్తున్నారు. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ నుంచి ప్రారంభం కానుంది. ఒక తెలుగు నిర్మాత, తెలుగు దర్శకుడు కలిసి బాలీవుడ్ టాప్ స్టార్‌ను హ్యాండిల్ చేయడం స్పెషల్. దిల్ రాజు తన మార్క్ మేకింగ్‌తో బాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తారో చూడాలి. నటీనటుల ఎంపికలోనే ఇంతటి జాగ్రత్తలు తీసుకుంటున్నారంటే, కథ విషయంలో కూడా మేకర్స్ చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నట్లు కనిపిస్తోంది. ?ఇక సల్మాన్ నయనతార కాంబినేషన్ ఈ సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచేసింది చేసింది. రాబోయే రోజుల్లో ఈ ప్రాజెక్ట్ నుంచి మరిన్ని ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ వచ్చే అవకాశం ఉంది.